TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 340 | గురువారం 17-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## చందు నాయక్‌పై 2 తుపాకులతో కాల్పులు

### హత్య ఘటనలో 8 నుంచి 10 మంది ప్రమేయం

**చాదర్‌ఘాట్, జూలై 16:** సీపీఐ నేత చందు నాయక్ హత్య కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన్ను హత్య చేసేందుకు దుండగులు అద్దెకారులో వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. హత్యకు ఒకరోజు ముందే చైతన్యపురిలో ఓ సంస్థ నుంచి కారును అద్దెకు తీసుకున్నట్లు తేల్చారు. చందు నాయక్‌ను హత్యచేశాక.. నలుగురు నిందితులు కారులో చైతన్యపురివైపు పారిపోయారు. నలుగురిలో ముగ్గురు మధ్యలోనే దిగిపోగా.. ఒకరు కారును అద్దెకు తీసుకున్న సంస్థలో అప్పగించాడు. అనంతరం.. కారును అప్పగించిన నిందితుడు అక్కడి నుంచే ఆన్‌లైన్‌లో బైక్‌ను బుక్ చేసుకొని ఉప్పల్ వైపు వెళ్లినట్లు గుర్తించారు. కారును ఇప్పటికే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆలయాల బడ్జెట్‌కు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

### మంత్రి కొండా సురేఖ ఆదేశం



**హైదరాబాద్, జూలై 16 :** దేవాదాయ శాఖ పరిధిలోని పెద్ద ఆలయాల వార్షిక బడ్జెట్‌కు ఇకపై ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఆలయాలకు బడ్జెట్ కేటాయింపుల్లో జరుగుతున్న అక్రమాల కట్టడి చర్యల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ మెమో జారీ చేశారు. ఇప్పటి వరకు దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే ఆలయాల వార్షిక బడ్జెట్‌కు.. ఆలయ అధికారుల నుంచి వచ్చే ప్రతిపాదనలకు ఆ శాఖ అధికారులు ఆమోదం తెలిపేవారు. అయితే బడ్జెట్ కేటాయింపులు, మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలున్నాయి. దీంతో ఇకపై ఆ తరహా సమస్యలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## వచ్చే ఏడాది దసరా నాటికి ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, ఉప్పల్, జూలై 16 :** వచ్చే ఏడాది దసరా నాటికి ఉప్పల్–నారపల్లి ఫ్లైఓవర్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ హైవే తరువాత అతిపెద్ద ఫ్లైఓవర్‌గా ఉప్పల్–నారపల్లి ఫ్లై ఓవర్ ఉంటుందని చెప్పారు. బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి క్షేత్రస్థాయిలో ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కి.మీ. మేర నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2017లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల మొదలైతే అనేక అవరోధాలతో పనుల్లో జరిగిన జాప్యంతో వరంగల్, యాదగిరిగుట్ట, భువనగిరి వైపు వెళ్ళే ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో ఉన్న పరిచయాలతో ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కాంట్రాక్టర్‌ను మార్చి పనులు కొత్త వారికి ఇప్పించామన్నారు.

**టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కోమటిరెడ్డికి ఆహ్వానం**

అమెరికాలో ఆగస్టు 8, 9, 10 తేదీల్లో జరిగే తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ (టీడీఎఫ్) సిల్వర్ జూబ్లీ వేడుకలకు రావాలని కోరుతూ ఫోరమ్ ప్రతినిధులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆహ్వానం అందించారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# జలవివాదాలపై కమిటీ

## రెండు రాష్ట్రాల నిపుణులు, అధికారులతో ఏర్పాటు.. 21లోగా నియామకం

- రిజర్వాయర్ల ఔట్‌ఫ్లోల వద్ద టెలిమెట్రీలకు సుముఖం
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఏపీకి తరలింపు - గోదావరి బోర్డు హైదరాబాద్‌లో కొనసాగింపు
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం - రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో నిర్ణయాలు



**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 16 :** తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి నదులకు సంబంధించి జలవివాదాల పరిష్కారానికి ముందడుగు పడింది. రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల సమస్యల సమగ్ర పరిష్కారానికిగాను కమిటీని నియమించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధికారులు, సాంకేతిక నిపుణులతో ఈ కమిటీని ఈ నెల 21లోగా నియమించనున్నారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి 13 అంశాలు ఎజెండాగా నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు.. నీటి పారుదల శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు హాజరయ్యారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలు, నీటి నిర్వహణ పద్ధతులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. వివాదాల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటుపై నిర్ణయంతోపాటు కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల నుంచి కాలువలకు వెళ్లే నీటి ప్రవాహాల తీరుతెన్నులను రియల్ టైంలో పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు శ్రీశైలం డ్యామ్‌ను పరిరక్షించడానికి జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) నివేదిక మేరకు మరమ్మతు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇక కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ను హైదరాబాద్ నుంచి ఏపీకి తరలించాలన్న నిర్ణయం కూడా జరిగింది. గోదావరి బోర్డును హైదరాబాద్‌లో కొనసాగిస్తూ.. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని విజయవాడ లేదా అమరావతికి తరలించేందుకు ఇద్దరు సీఎం రేవంత్‌రెడ్డి, చంద్రబాబు అంగీకారం తెలిపారు.

**ఇది తెలంగాణ విజయం..**

తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు ఇరు రాష్ట్రాలు, జలశక్తి అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కమిటీ ఏర్పాటుకు నిర్ణయం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల వినియోగంపై టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు, శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకరించిందని చెప్పారు. ఇది తెలంగాణ సాధించిన విజయమన్నారు. శ్రమశక్తి భవన్‌లో ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఢిల్లీలోని లీ మెరిడియన్ హెూటల్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. సమావేశంలో బనకచర్లకు సంబంధించిన అంశాలేవీ ప్రస్తావనకు రాలేదన్నారు. గోదావరి–బనకచర్ల కడతామని ఏపీ అడిగితేనే కదా.. తాము అభ్యంతరం తెలిపేదని వ్యాఖ్యానించారు. అసలు ఎజెండాలో బనకచర్ల ప్రతిపాదనే లేదని, అలాంటప్పుడు ఆ ప్రాజెక్టును ఆపాలనే చర్చ ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. బనకచర్లపై తాము ఇప్పటికే ఫిర్యాదు చేశామని, తమ ఫిర్యాదును పరిగణలోనకి తీసుకుని పోలవరం అథారిటీ, సీడబ్ల్యూసీ, గోదావరి బోర్డు ఏపీ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశాయని గుర్తు చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థలు కూడా ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు లేవనెత్తాయని తెలిపారు. కృష్ణా, గోదావరి నదులపై ఉమ్మడి రాష్ట్రాల సమస్యలను చర్చించడానికి, గుర్తించడానికి ఇంజినీర్లు, నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో చర్చించిన తర్వాత మిగతా అంశాలు ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్మాణం, పాత ప్రాజెక్టులకు అనుమతులు, నిర్మిస్తున్న ప్రాజెక్టులపై అభ్యంతరాలు.. వంటివన్నీ కమిటీ 30 రోజుల్లో గుర్తిస్తుందని అన్నారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశమని పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు రోల్ మోడల్.. తెలంగాణ

### అందులో భాగం కావడం నా అదృష్టం

### ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి భేటీలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్, జూలై 16**

బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. 'మనమెంతో.. మనకంత' అన్న రాహుల్‌గాంధీ నినాదాన్ని సమగ్రంగా అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ తీసుకుందన్నారు. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ అసెంబ్లీలో బిల్లులను ఆమోదించి.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు వీలుగా కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాంటి చరిత్రాత్మక ఘట్టంలో తనకూ భాగస్వామ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. బెంగళూరులో బుధవారం కర్ణాటక సీఎం సిద్దరామయ్య అధ్యక్షతన ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హెూదాలో బీసీ డిక్లరేషన్‌ను తాను ప్రతిపాదించానని, ఆ సభకు సిద్దరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారని గుర్తు చేశారు. ఇప్పుడు టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో బీసీ రిజర్వేషన్ కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డితోపాటు సైనికుడిలా పనిచేస్తున్నానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అగ్రకులానికి చెందిన వారైనా బీసీ రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని అక్టోబరు నెలలో హైదరా బాద్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పార్టీ నేతలు వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు భారీ వర్షాలు..

### పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, జూలై 16 :**



తెలంగాణలోని పలు జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, జనగాం, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

**ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద**

శ్రీశైలం, నాగర్జునసాగర్ ప్రాజెక్టులకు వరద నిలకడగా కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద 48,143 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా విద్యుదుత్పత్తి, పోతిరెడ్డిపాడు, ఎంజీకేఎల్ఐ ద్వారా 89,938 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి దిగువకు నీటి విడుదలను అధికారులు పెంచారు. జూరాల వద్ద 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా 41 వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహకంలో వరద పెరుగుతుండటంతో దిగువ ప్రాజెక్టులను ఇన్‌ఫ్లోలు పెరిగే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఇన్‌ఫ్లో 65,900 క్యూసెక్కులు కాగా నీటిమట్టం 558.70 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా బుధవారం నాటికి 229.3671 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# ఆపరేషన్ కగార్‌తో భారీ నష్టమే

## అంగీకరించిన మావోయిస్టులు.. ఫ్లెక్సిబుల్ యుద్ధానికి పిలుపు.. గత ఏడాది 357 మంది మృతి

**- ఈ నెలాఖరు నుంచి అమర వీరుల వారోత్సవాలు - మావోయిస్టుల నివేదికలో వెల్లడి - పోలీసు లెక్కల్లో 217 మరణాలే?**

**హైదరాబాద్, జూలై 16:** వచ్చే ఏడాది మార్చికల్లా మావోయిజాన్ని నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో ప్రారంభించిన 'ఆపరేషన్ కగార్'తో తమకు భారీ నష్టమే జరిగినట్లు మావోయిస్టు పార్టీ అంగీకరించింది. ఈ మేరకు సీపీఐ(మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ జూన్ 23న 22 పేజీల ఓ నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. గత ఏడాది మొత్తం 357 మంది మావోయిస్టులు పోరాటంలో చనిపోయారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ మే 20న ఛత్తీసగఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన నేపథ్యంలో.. ఇకపై అనుసరించాల్సిన కొత్త వ్యూహాలను ఈ నివేదికలో మావోయిస్టు నేతలు వివరించారు. 1967లో పశ్చిమబెంగాల్‌లోని నక్సల్బరీలో మొదలైన నక్సలిజం ఉద్యమం.. ఛత్తీసగఢ్, ఝూర?ండ్, బిహార్, ఒడిసా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలకు విస్తరించిన విషయం తెలిసిం దే..! ఇది దేశానికి అతిపెద్ద అంతర్గత భద్రత సమస్యగా కేంద్రం భావించింది. ఈ క్రమంలో చేపట్టిన ఆపరేషన్లతో గత ఏడాది 357 మంది నక్సలైట్లు మరణించినట్లు, వీరిలో 136 మంది మహిళలున్నట్లు మావోయిస్టు పార్టీ తాజా నివేదిక స్పష్టం చేసింది. నలుగురు మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో, ఒకరు ప్రమాదంలో చనిపోయారని పేర్కొంది. "357 మందిలో.. 80 మందిని నకిలీ ఎన్‌కౌంటర్‌లో హతమార్చారు. మరో 269 మంది పోలీసు బలగాల ముట్టడిలో చనిపోయారు. వీరిలో బస్వరాజ్‌తో కలిపి.. నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర స్థాయి నాయకులు, 17 పీఎల్‌జీఏ సభ్యులు, ఆరుగురు ప్రజా విభాగానికి చెందినవారు, 34 మంది సాధారణ ప్రజలు ఉన్నారు. మరో 36 మందికి సంబంధించిన సమాచారం తెలియదు" అని ఆ నివేదిక స్పష్టం చేస్తోంది. అయితే.. పోలీసుల రికార్డులు మాత్రం గత ఏడాది 217 మంది మావోయిస్టులు చనిపోయినట్లు చెబుతున్నాయి. ఈ ఏడాది ప్రథమార్థానికి ఆ సంఖ్య 460కి చేరినట్లు వివరిస్తున్నాయి.



**వైఫల్యాలకు కారణాలు..**

ప్రభుత్వాలు నక్సల్స్ ఆపరేషన్లకు 20వేల మంది జవాన్లను మోహరించగా.. తమ గెరిల్లా యుద్ధ నియమాలు, రహస్య విధానాలు సరిగ్గా అమలవ్వకపోవడంతో దెబ్బతిన్నట్లు నివేదిక పేర్కొంది. "ఒకచోట ఉండొద్దు.. గాలిలా విస్తరించాలి. నీటిలా ప్రవహించాలి.. శత్రువు శక్తిమంతంగా ఉన్నప్పుడు .. బలగాన్ని కాపాడుకుంటూ పోవాలి" అనే వ్యూహాన్ని విస్మరించడం వల్ల నష్టం జరిగినట్లు విశ్లేషించింది.

**ఫ్లెక్సిబుల్ యుద్ధమే మార్గం?**

తమ పోరు కొనసాగుతుందని మావోయిస్టు పార్టీ తన తాజా నివేదికలో స్పష్టం చేయగా.. ఇకపై ఫ్లెక్సిబుల్ యుద్ధ పద్ధతులను అవలంభించాలని నిర్ణయించినట్లు తెలిపింది. అంటే.. బలగాలతో నేరుగా తలపడకుండా.. వీలు చిక్కినప్పుడు గెరిల్లా పోరాటాలు, లేదంటే.. మందుపాతరలతో నష్టం కలిగించడం వంటి చర్యలు ఉత్తమమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 'పీఎల్‌జీఏని బలోపేతం చేసి, పార్టీని రక్షించుకోవాలి. గత ఏడాది పీఎల్‌జీఏకి చెందిన 75 మంది చనిపోగా.. 130 మంది గాయపడ్డారు' అని ఆ నివేదిక వివరిస్తోంది. అమరులను స్మరించుకుంటూ.. ఈ నెల 28 నుంచి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల వారోత్సవాల'ను నిర్వహించాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది.

## అమెరికా నుంచి మీ ఫోన్లను తెప్పించండి

### ప్రభాకర్‌రావుకు సిట్ ఆదేశాలు..8 గంటల పాటు విచారణ



**హైదరాబాద్, జూలై 16:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బుధవారం మరోమారు సిట్ విచారణకు హాజరయ్యారు. ట్యాపింగ్ జరిగినప్పుడు ప్రభాకర్ రావు వాడిన అధికారిక సెల్‌ఫోన్‌ను మాత్రమే ఆయన సిట్‌కు అందజేశారు. ల్యాప్‌టాప్, ట్యాబ్‌లలో డాటాను ఆయన డిలీట్ చేయడంతో.. సిట్ అధికారులు ఎఫ్ఎసఎల్ విశ్లేషణ, డాటా రికవరీకి పంపారు. అయితే.. ప్రభాకర్‌రావు ట్యాపింగ్ సమయంలో వాడిన రెండు సెల్‌ఫోన్లను అమెరికాలోనే వదిలేశారు. దీంతో.. "మీ ఫోన్లను అమెరికా నుంచి తెప్పించండి.." అంటూ సిట్ అధికారులు ప్రభాకర్‌రావును ఆదేశించారు. అధికా రులు ఆయనను దాదాపు 8 గంటల పాటు ప్రశ్నించి నా.. విచారణకు సహకరించలేదని తెలిసింది. ఎస్ఐబీలో ఆధారాలను ధ్వంసం చేయడం, అక్రమంగా మోసపూరితంగా పలువురి ఫోన్లను ట్యాపింగ్ చేయడం, ప్రభాకర్‌రావు వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలపై సిట్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది.

## యాదగిరిగుట్ట రైల్వే ప్రాజెక్టుకు రూ.100 కోట్లు

### కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎంపీ చామల కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, జూలై 16:** ఘట్‌కేసర్– యాదగిరి గుట్ట ఎంఎంటీఎస్ రైలు ప్రాజెక్టు పనుల నిమిత్తం రూ.100 కోట్లు కేటాయించినట్టు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఈ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డికి బుధవారం లేఖ ద్వారా తెలిపారు. సుమారు 33 కి.మీ మేర ఉన్న మూడో లైన్ మార్గం కోసం కేటాయించిన రూ.412 కోట్లు విడుదల చేయాలని గత పార్లమెంట్ సమావేశాల్లో జీరో అవర్‌లో ఎంపీ చామల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో చామలకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. 'ఏప్రిల్ 3న జీరో అవర్ సందర్భంగా ఘట్‌కేసర్– యాదగిరి గుట్ట రైలు మార్గం కోసం రూ.412 కోట్లు విడుదల చేయాలని మీరు కోరారు. 2016లో ఎంఎంటీఎస్ కింద ఖర్చు భాగస్వామ్య ప్రాతిపదికకు ఆమోదం లభించింది. కానీ.. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు డిపాజిట్ చేయకపోవడంతో ప్రాజెక్టు ప్రారంభించలేకపోయాం. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పూర్తిగా రైల్వే శాఖ నిధులతో చేపడుతున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టు కోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం' అని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశ్వినీ వైష్ణవ్, కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవనీత్ సింగ్‌కు ఎంపీ చామల కృతజ్ఞతలు తెలిపారు.



# వలిగొండ మండలానికి అదనపు సర్వేయర్‌ను నియమించాలి



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జులై 16**

వలిగొండ మండలంలోని 37 గ్రామాల్లో ఉన్న రైతాంగం సర్వేయర్ సక్రమంగా అందుబాటులో ఉండకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ యొక్క భూముల ఎక్కువ, తక్కువలను సరి చేసుకునేందుకు అనేకమంది తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వెంటనే అదనపు సర్వేయర్ నియమించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ దశరథ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్ద మండలం గా ఉన్న వలిగొండ మండలానికి ఒక్కరే సర్వేయర్ ఉండడంతో వారు సక్రమంగా రైతులకు అందుబాటులో లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఒకవైపు ఉన్న ఒక్క సర్వేయర్ ను బునాది గాని, ధర్మారెడ్డి పల్లి, మరియు కాలేశ్వరం కాలువల సర్వేల కోసం పై అధికారులు నిరంతరం పంపుతుండడంతో సర్వేయర్ అందుబాటులో లేకపోవడంతో రైతులు తమ పంట పొలాలను కొలిచేందుకు రోజుల తరబడి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా స్థాయి రెవిన్యూ అధికారులు స్పందించి మండలానికి అదనంగా సర్వేయర్ ను నియమించాలని రైతాంగ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,మండల నాయకులు మంగ బాలయ్య,కందగట్ల సాయి రెడ్డి,కంబాలపల్లి మల్లేశం, రైతులు నరసింహ,నాగయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోషన్ షెడ్యూలు వెంటనే విడుదల చేయాలి

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి**

**తొవ్వ,గార్ల జూలై 16బీ**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న హై స్కూల్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ప్రమోషన్ షెడ్యూలు విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ గార్ల మండలం శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లూరు, పోచారం ఉన్నత పాఠశాల, కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపురం, ముల్కనూరు హై స్కూల్స్ సందర్శించి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న హై స్కూల్ హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్స్ ప్రమోషన్స్ ను వెంటనే ఇవ్వాలని, సంవత్సరం పైన పెండింగ్లో ఉన్నటువంటి అన్ని రకాల బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని,రాష్ట్రంలో అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి భద్రునాయక్, గార్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సుందర్, ఎస్కే షరీఫ్, ఉపాధ్యక్షులు కే దేవేందర్ రెడ్డి, కార్యదర్శులు డేవిడ్, మధు, ఆర్వి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# సైడ్ కాలువలో ప్లాస్టిక్ కవర్లు చెత్త వేయకూడదు

**కాలువల్లో చెత్తాచెదారం వేస్తే వ్యాధులు ప్రభలుతాయి, - పంచాయతీ కార్యదర్శి రాము నాయక్,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 17,**

సైడ్ కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ కవర్లు, గాజు గ్లాసులు సీసాలు, వేస్తే నీళ్లు పోకుండా నిలిచి దోమలు పెరిగటం వలన డెంగు, మలేరియా, ఫైలేరియా తదితర వ్యాధులు వస్తాయని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు రాము నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో సైడ్ కాలువల్లో చెత్తను గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సైడ్ కాలువల్లో చెత్త వేయడం వల్ల ఒండ్రు మట్టి పేరకపోయి నీళ్ల పోక దోమలు బాగా పెరిగాయని అన్నారు. నీళ్ల నిలువ ఉంటే దోమలు ఉండి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ ఫైలేరియా వ్యాధులు వస్తాయని అన్నారు. సైడ్ కాలువల్లో చెత్త వేస్తే నీళ్లు పెన్షన్ ఆఫ్ చేస్తామని అన్నారు. చెత్త డబ్బాలో చెత్త వేస్తే గ్రామపంచాయతీ సిబ్బంది వచ్చి చెత్తను తరలించుకుని పోతారని ఆయన తెలిపారు. ఇండ్ల పరిసరాలు పరిశుభ్రతంగా ఉంచుకుంటే రోగాలు రాకుండా ఉంటాయని దోమలు ఉండటం వల్ల ఎక్కువ రోగాలు వస్తాయని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు దోమలు రావని ఆయన తెలిపారు. రోజు విడిచి రోజు గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి గ్రామం లో పర్యటిస్తూ ఎవరి ఇంటి ముందు చెత్త ఉంటే వారికి ఫైన్ పడుతుందని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వడ్లకొండ లక్ష్మయ్య. వడ్లకొండ ఉపేందర్. వద్దుగాల రాములు, తదితరులు ఉన్నారు.

# పంచాయతీరాజ్ శాఖలో ఏసీబీ సోదాలు

**రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కనక రత్నం**

**తొవ్వ : 16 జుల్తై,ఎల్బీనగర్ ప్రతినిధి**

పూర్తి వివరాల్లోకి వెళితే కొన్ని రోజుల క్రితమే పదవి విరమణ చేసిన కనక రత్నం.కనక రత్నం పదవీ కాలాన్ని ఏడాది పాటు పొడిగిస్తూ పోస్టింగ్ ఇచ్చిన ప్రభుత్వం.ఫిర్యాదుదారుని బదిలీ మరియు పోస్టింగ్ కోసం” ఫిర్యాదుదారుని నుండి రూ.50,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ -వీరవల్లి కనకరత్నం.ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ



అవినీతినిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన వాట్సాప్ ( 9440446106) ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్ (@TelanganaACB) మరియు వెబ్ సైట్ ( acb.telangana.gov.in ) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును అని అధికారులు తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై జయముఖిలో అవగాహన కార్యక్రమం

**ముఖ్య అతిధులుగా నర్సంపేట సీఐ ఎస్. శ్రీనివాస్, చెన్నారావు పేట - ఎస్సై జి. రాజేష్ రెడ్డి**

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై,16:**

జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్,నర్సంపేటలోమాదకద్రవ్యాల నియోగం నివారణపైఅవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట సీఐ ఎస్. శ్రీనివాస్ , చెన్నారావుపేట ఎస్ఐ జి. రాజేశ్ రెడ్డి హాజరై, మాదకద్రవ్యాల వినాశక ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలు వ్యక్తిగతంగా, కుటుంబంగా, సమాజపరంగా ఎలా నాశనం చేస్తాయో స్పష్టంగా వివరించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచుకున్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మాదకద్రవ్యాలకు నో చెప్పి ఆరోగ్యవంతమైన జీవితం గడిద్దాం అనే సందేశాన్ని వారు గట్టిగా పునరుద్ఘాటించారు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా జగృతి పోలీస్ కళాబృందం ప్రదర్శించిన పాటలు, నాటకాలు, మరియు నృత్యాలు విద్యార్థులలో చైతన్యం రేకెత్తించాయి. ఈ కళాబృందం తమ వినూత్న ప్రదర్శనల ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను తేటతెల్లం చేస్తూ, యువతను మంచి మార్గంలో నడిపించడానికి కృషి చేస్తోంది.



వారి సందేశాత్మక ప్రదర్శనలు విద్యార్థులలో మంచి స్పందనను పొందాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఓ ఎస్ డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వి. జనకి, డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డా. హమీద్ పాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి. సందీప్, శారీరక విద్య ఉపాధ్యాయులు ఎల్. వేంగల్ రావు, వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం, భవిష్యత్తులో అండగా ఉంటాము,

**అపద ఉంటే ఫోన్ చేయండి,**

**పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బజ్జూరి వెంకట్ రెడ్డి,**

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 16,**

పూర్వ విద్యార్థి 1989బి92 బ్యాచ్ డిగ్రీ క్లాస్ మెంట్ నిమ్మనగోటి వీరన్న అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బజ్జూరి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వీరన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వీరన్న కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయం ఎంతో కొంత సహాయం అందించాలని మిత్ర బృందం ఆలోచన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భవ్యశత్ లో ఏ అవసరం వచ్చినా సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థి సంఘం లో పేద కుటుంబ సభ్యులు అనారోగ్యం తో ఉంటే వారి ఆర్థిక పరిస్థితి బట్టి ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం మల్లం నవీన్, తోట శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఆకుల శ్రీనివాస్, కేతిరెడ్డి యాకుబ్ రెడ్డి, విజయ్, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, జులై16:**

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి. తాను సౌమ్యంగా అందరినీ ఆదరించారు. కార్యకర్తలకు అండగా నిలిచారు. కష్ట సుఖాల్లో పాలు పంచుకున్నారు. పార్టీనీ తాను ముందుండి నడిపించారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో తానొక కీలకమైన వ్యక్తిగా ఎమ్మెల్యే అభివర్ణించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో, మండల కేంద్రములలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మండుతున్న ఎండలతో ఎండిపోతున్న వరి నార్లు

**-ట్యాంకర్ లతో వరి నారుకు బిందెలతో నీరు సరఫరా.**



**బయ్యారం,తోవ్వ,జులై 16.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తీవ్ర వర్షా బావ కారణంగా , మండుతున్న ఎండలు రైతుల కండ్లెదుట వరి నారు మడులు ఎండి పోవడం గమనించి వాటర్ ట్యాంకర్ లతో నీటిని తెచ్చి వాటిని తుడుపు తున్నట్లు రైతులు తెలిపారు. వివరాలలోకి వెలితే కస్తూరి నగరం గ్రామంలో కొంత మంది గిరిజన రైతులు 25 కేజీలు జై శ్రీరాం విత్తనాలను సుమారుగా 15 వందలకు కొనుగోలు చేశామని,నారు ఎండి పోయిన తరువాత వర్షాలు పడితే, సమయానికి నారు లేక పోతే పొలం బీడు అవుతుందని వ్యయ ప్రయాసాలను లెక్క చేయకుండా నారుకు బుధవారం నీటిని అందించి బ్రతికిస్తున్నామని తెలిపారు.

# తెలంగాణ పోరాట యోధుడు హన్మంతుకు ప్రముఖులు నివాళులు

**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి జులై16:**



తెలంగాణ ఉద్యమంలో ముందుండి వీరోచితంగా పోరాడిన మహబూబాబాద్ నివాసి గుంజే హన్మంతుకు పలువురు ప్రముఖులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల గుంజే హన్మంతు కాలం చేయడం తెలిసిందే. బుధవారం మాజీ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్ రావు వేరు వేరుగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట మహబూబాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ, జేఏసీ జిల్లా నాయకులు పిల్లి సుధాకర్ లతో పాటు తదితర బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# వ్యవసాయం లాభసాటిగా ఉండేలా అధికారులు కృషి చేయాలి

## - ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్ రావు



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, జులై16:**

మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించి వ్యవసాయం లాభసాటిగా ఉండేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్ అన్నారు బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మహబూబాబాద్ జిల్లా మల్యాల గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రం, జివిఆర్ హార్టికల్చర్ రీసర్చ్ సెంటర్ ను సందర్శించి అధికారులు, సైంటిస్టులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ సిబ్బంది, సైంటిస్టులు ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు. ఈ ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ. ... ఈ ప్రాంతంలో కెవికె, జివిఆర్ హెచ్ఆర్సీ ఏర్పాటు చేయుటకు కోట్ల రూపాయల విలువగల భూమిని ప్రభుత్వానికి అందజేసి ఇంత గొప్ప సంస్థని ఏర్పాటు చేయుటకు సహకరించిన జన్నారెడ్డి రఘోత్తం రెడ్డి సేవలను కొనియాడారు. ఇక్కడ పనిచేస్తున్న సైంటిస్టులు సేవాభావంతో పనిచేయాలని ఆధునిక సాంకేతిక పద్ధతులలో రైతులు వ్యవసాయం చేసే విధంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి రైతులను చైతన్యపరచవలసిందిగా కోరారు. వ్యవసాయ శాఖ వారితో అనుసంధానమై రైతులతో మమేకమై కొత్త వంగడాలను సాంకేతిక విధానాలను వ్యవసాయ రంగంలో తీసుకువచ్చి రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉండే విధంగా రైతుల అభ్యున్నతికి అధికారులు కృషి చేయాలని కోరారు. సామాజిక మాధ్యమాల ద్వారా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ మెలకువలను సాంకేతిక విధానాలను రైతులకు అందించడంలో చిత్తశుద్ధితో సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. కెవికె, హెచ్ ఆర్ సి లో ఉండబడిన సమస్యలను యూనివర్సిటీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అనతి కాలంలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మరిన్ని నిధులు ఈ సంస్థలకు వచ్చే విధంగా యూనివర్సిటీ, ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, జివిఆర్ హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ అధికారులు సైంటిస్టులు సిబ్బంది, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు ఎస్కే మహబూబ్ పాషా, తేళ్ల శ్రీనివాస్, మార్నేని రఘు, ఆవుల వెంకన్న, తప్పెట్ల వెంకన్న,ఎడ్ల వేణు, జెర్రిపోతుల వెంకన్న, కొండపల్లి కరుణాకర్ రెడ్డి, కర్పూరపు గోపి, అంబాల శివ, అంబరీష్, మల్యాల పిఎసిఎస్ చైర్మన్ వెంకన్న, రైతులు, మల్యాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం ఇచ్చే రైట్ లేదా

## చట్టం అంటే అంత చులకన - సమాచార హక్కు చట్టం బోర్డు లేని మండలవిద్యా వనరు ల కేంద్రం

**తొవ్వ, ప్రతినిధి ఖానాపూర్, జూలై,16:**

ప్రజలకు జవాబుదారీ తరంగా ఉండాల్సిన అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు.... రాజ్యాంగం ద్వారా చట్టం రూపేనా వచ్చిన ప్రశ్నించే హక్కును సైతం అధికారులు తమ కర్కషా పాదాల కింద తొక్కిస్తున్నారు. ప్రజలకు నిరంతరం జవాబు దారితనం తెలియజేసి సమాచార హక్కు చట్టం ఖానాపురం మండల లో కనీసం కనిపించడం లేదు మండలం లోని విద్యా వనరుల కేంద్రంకు ఎలాంటి సమాచారహక్కు చట్టం బోర్డు లేదు దాని గురించి పలుమార్లు సూచించినా కూడా పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసలు వారికీ సమాచార హక్కు చట్టం అంటే చులకన లేదా దానిపై అవగాహన లేని త నమా,అర్ధం కావటం లేదు కొందరు సమాచారం కోసం దరఖాస్తు చేసి నెల రోజులు దాటిన సమాచారం ఇవ్వడం లేదు, అంటే ఆ చట్టం పై ఎంఈఓ కున్న అవగాహన రాహిత్యం కు నిదర్శనం, అలాంటప్పుడు జవాబుదరితనం ఎక్కడ ఉంటుంది. ఎంఆర్సి కి నిధులు వచ్చినా కూడా బోర్డు లేకపోవడం మరి విచిత్రంగా ఉంది.మరి డబ్బులు దీని కోసం ఖర్చు చేసి ఉన్నారు,మమ్మల్ని ఎవరడు గుతారు అనే ధైర్యం మా, లేక ఉన్నంతధికారుల నిర్లక్ష్యం మా,అయిన అసలు సమాచారం అంటే ఏమిటి.పి ఐ ఓ ఎవరు అప్పిలేట్అథ రిటి ఎవరు అనే విషయం ఎంఈఓ కు తెలుసా.




ఎమ్మార్సీ సిబ్బందికి తెలియకా పోవడం ఎంత అవగాహన లోపంతో అధికారులు ఉన్నారు అని తెలుస్తుంది.ఇలాంటి వారిపై పక్కనే ఉన్న ఎంపీడీవో గాని ఎమ్మార్వో గాని ఏ లాంటి విజి ట్ చేయడం లేదా వారిపై చర్యలు తీసుకోవడం కూడా లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమాచార బోర్డు ఏర్పాటు చేయగలరు .అలాగే సమాచారం అడిగిన వారికి సమాచారం గడువు లోగ ఇప్పించేలా చర్యలు తీసుకునేలా ఏర్పాటు చేయగలరని మండల ప్రజలు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నరు.

# కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలి

## కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చెయ్యాలి - సిపిఐ ( ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకుల డిమాండ్



**తొవ్వ,గార్ల జూలై 16**

ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండారి ఐలయ్య, జడ సత్యనారాయణ, డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. అఖిల భారత రైతుకులి సంఘం గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల జనరల్ కౌన్సిల్ గార్ల అంబేద్కర్ భవనం లో సూత్రపు మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వారు ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో నడిపిస్తామని గొప్పగా చెప్పిన మాటలన్నీ ఒక్కొక్కటి పేలపిండి వలె గాలిలో కలిసిపోతున్నాయని, నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్యకు పాలన అందిస్తామన్న ప్రజాస్వామ్యక పాలన మాటలకే పరిమితమైందని, కేసీఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పెట్టే విధంగా పాలిస్తామని ఊరు వాడ చాటింపు చేసిన కాంగ్రెస్ పాలన గత పాలకుల అడుగుజాడలోనే నడుస్తున్నదని వారన్నారు .అలాగే కేంద్రంలో ఉన్నట్టు బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ పెట్టుబడిదారులకు ప్రయోజనాలు కలిగే విధంగా చేస్తుందని ఆ చట్టాల రద్దు కోసం ఉద్యమించవలసిన అవసరం ఉందని, దశాబ్దాల కాలం పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేడు ఉన్నదని ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్చినం చేసే చర్యలను ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం మూడు సంఘాల కమిటీలను ఎన్నుకున్నారు. అందులో బాగంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల కమిటీని 15 మందితో పాటు అధ్యక్షులుగా మాలోతు మానియా, ప్రధాన కార్యదర్శిగా గౌని మల్లేష్, అలాగే ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ గార్ల మండల అధ్యక్షురాలుగా మారుతి సైదమ్మ, ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ సుజాత వీరితోపాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ గార్ల మండల అధ్యక్షులుగా గుడి చుట్టూ శంకర్, ప్రధాన కార్యదర్శిగా కుషిని బాబురావు వీరితోపాటు 13 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు.ఈ సంఘాల నిర్మాణం ముందు జెండా ఆవిష్కరణ సూత్రపు మనోహర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు, నాయకులు గౌని భద్రయ్య, సిహెచ్ గణేష్, వి సక్రు, ముళ్ళ రంగారావు, ధరావత్ , పాలెపు వెంకటేశ్వర్లు, వంకడోత్ సక్రు, కొండయ్య, సిద్ధమైన మంగయ్య, జి మాధవరావు, ఇస్లావత్ రాందాస్, బొమ్మగంటి రాధా, కే భద్రి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయి సంజీవరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్.

**తొవ్వ,కేసముద్రం,జూలై 16:**

కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి మరణించగా విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమటం శ్రీనివాస్, బి ఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ సంఘ సంచాలకులు సిందూర్ యుద్ధ సైనికులకు సన్మానం



**బయ్యారం, తోవ్వ,జులై 16.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోనీ శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవస్థానం గంధంపల్లి గ్రామంలోని రామాలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సంఘ జెండా ఆవిష్కరించి సదా వత్సలే గీతాలాపన చేసి గురుపూజోత్సవం మంగళవారం ఘణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మానుకోట జిల్లా బౌతిక్ జంపాల సోమయ్య, ఆర్ఎస్ఎస్ మానుకోట పూర్తి కాలం కార్యకర్త సందీప్, ఆర్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు రమేష్, మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 1925 సం,,లో నాగపూర్ లో హెగ్డే స్థాపించారు.స్వాతంత్ర్యం రాక ముందే దేశంలో సంఘం ఆవిష్యకతను , భారత దేశం లో హిందూ ఐక్యతా,వ్యక్తి స్వాభిమానం తదితర అంశాలపై విపులంగా సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఇన్చార్జ్ బాణోత్ రాందాస్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు తుమ్మల శ్రీనివాసరావు, ఊకె రామూర్తి,కోశాధికారి దాసరి క్రాంతి,మండల కమిటీ సభ్యులు కూరియాల చంద్రయ్య, దేరంగుల రాంబాబు ,వన్నల రుద్రయ్య, వాన్నం రామారావు,అ డపు జై,బిజ్జ కనకయ్య,చాట్ల లక్ష్మీ పత్తి,మహేష్ , పృద్వి కుమార్,మేడే ఉప్పేంద్ర,దికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని బయ్యారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాను తుపాకుల సతీష్ ఆర్మీ జవాన్ గా పనిచేస్తున్న తుపాకుల రాజులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# బయ్యారం మండలంలో గంజాయి కలకలం

**బయ్యారం, తోవ్వ,జులై 16.**



మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇల్లందు -గంధంపల్లి ప్రధాన రహదారిపై బుధవారం కొత్త పేట పంచాయతీ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాని పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారు ఎవరు..? ఎన్ని కేజీలు గంజాయి దొరికిందో..? పూర్తి వివరాలు పోలీసులు వెల్లడిస్తే గాని మరింత సమాచారం వెలువడే అవకాశం ఉంది.దీనిపై ఎస్సై తిరుపతినీ వివరణ కోరగా గాంజా రవాణా చేస్తుండగా కొంత మందిని పట్టుకొని కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలు త్వరలో వెల్లడి చేస్తామని తెలిపారు.

# సిపిఐ నేతను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**సిపిఐ మండల నాయకులు,**

**ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్**

**తొవ్వ, కేసముద్రం, జూలై 16**



హైదరాబాదులోని శాలివాహన పార్కులో మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కేతావత్ చందు నాయక్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఐ మండల నాయకులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రకటనను విడుదల చేస్తూ చందు నాయక్ ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం ఎర్రజెండా పట్టుకుని పోరాడేవారని అన్నారు.భూ పోరాటంలో తను కీలక పాత్ర పోషించడమే కాకుండా పట్టాలు ఇచ్చినంతవరకు పేద ప్రజలకు అండగా ఉంటూ పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజా పోరాటాలను జీర్ణించుకోలేని దుష్టశక్తులు పగబట్టి మార్నింగ్ వాక్ చేస్తుండగా అకస్మాత్తుగా కారంపొ డి చల్లగా క్రింద పడ్డ అతని చాతిపై విచక్షణ రహితంగా గన్నుతో కాల్చి హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అధికారులు నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# కేంద్రీయ విద్యాలయంలో పర్యావరణ్ కాంపిటీషన్ - 2025 పోస్టర్ ఆవిష్కరణ

**నల్గొండ జిల్లా: తొవ్వ ప్రతినిధి: జులై 16**




నలగొండ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ్ కాంపిటీషన్ - 2025 పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ క్విజ్ కాంపిటీషన్ పోటీల కొరకు జూలై 1 ,2025 నుండి ఆగస్టు 21 , 2025 వరకు పాఠశాల, కళాశాల ,యూనివర్సిటీ విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జులై 1 నుండి ఆగస్టు 21 వరకు విద్యార్థులకు ఆన్లైన్లో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై కేంద్రీయ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని ,ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా పర్యావరణ అనుకూల సంచులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

## అన్ని విధాలుగా ఆదుకుంటాం - ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 16**
మండలంలోని మేచరాజు పల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెదగాని శ్రీహరి గౌడ్, నల మాస యాదగిరి గౌడ్ కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. బుధవారం మేచ రాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పెదగాని రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు నలమాస వెంకన్న గౌడ్ ల నాన్నలు మృతి చెందగా విషయం తెలుసుకుని స్వగ్రామానికి విచ్చేసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, భరోసా కల్పించారు. కార్యకర్తలు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, జిల్లా యువజన నేత ఆకుతోట సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల దేవేందర్ రావునాయకులు కొయ్యేడి కేదారి గౌడ్, ఆయా గ్రామాల నేతలు తదితరులున్నారు.

# ఘనంగా జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొవ్వ ,కేసముద్రం ,జూలై 16** ఘనంగా జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానుకోట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి పార్టీని కన్నతల్లిలా కాపాడి నేడు అధికారంలోకి తీసుకురావడానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆయుబ్ ఖాన్, దన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న , బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండీ తాజోద్దీన్,తరాల సుధాకర్,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు రషీద్ ఖాన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,బదవత్ శంకర్,మాజీ ఉపసర్పంచ్



రఫీ, నవాజ్ అహ్మద్, రాపోలు శ్రీనివాస్,చెడుపెల్లి ఎలేందేర్,పరకాల కుమార్, బోడ విక్కి,బాధ్య,ఉప్పునూతల శ్రీను, సెవల్,మహేందర్ రెడ్డి,కొందండ పని,హరి కృష్ణ,ఎండీ సమీర్, ఎండీరఫీ,సన్నీ,దినేష్,బాల, హనుమ,పిల్లి రమేష్,మహేష్, గొట్టం రమేష్,బాల్ మోహన్, తదితరులు ఉన్నారు.

# అస్తవ్యస్తంగా మున్సిపల్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలు

- తెరుచుకొని అంగన్వాడీ కేంద్రాలు - నాయకుల అధికారుల భజనలో.. అంగన్వాడీ టీచర్
- ఆయాలతో నెట్టుకొస్తున్న సెంటర్లు - లెక్కకు మించిన విద్యార్థులు... పౌష్టికాహారం పక్కదారి
- మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలపై తొవ్వ ప్రత్యేక కథనం




**తొవ్వ ,ప్రతినిధి ,జులై 16:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాలను దేశానికి ఆదర్శంగా నిలిచేలా సంకల్పించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ.. మాతాశిశు మరణాలను నివారించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు మహబూబాబాద్ లాంటి గిరిజన ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా మారాయి . జిల్లామున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న సెంటర్ల నిర్వహణపై బుధవారం "తొవ్వ " నిర్వహించిన ప్రత్యేక సందర్శన లో పలు ఆందోళనకర ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి.

జిల్లాలో మొత్తం అంగన్వాడీకేంద్రాలు 170 ఉండగా మునిసిపాలిటీ పరిధిలో 82 సెంటర్లు వున్నాయి. ఇందులో ఎక్కువగా,ఆయాలు ఉంటే టీచర్లు లేరు టీచర్లు ఉంటే ఆయాలు లేరు రెండు లేని చోట ఇంచార్జ్ లుగా ప్రయివేట్ వ్యక్తులు ఓ రెండు మూడు గంటలు తీసి మళ్ళీ మూసివేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని బిసి కాలనీ సెంటర్ లో ప్రయివేట్ ఆయా పనిచేస్తూన్నారు. ఆ సెంటర్ లో పనిచేసే అంగన్వాడీ టీచర్ మాత్రం అందుబాటులో లేదు సదరు టీచర్ ఎక్కడికి వెళ్ళి వుంటారు అని ఆరా తీయగా..మీటింగ్ కి వెళ్లిందని చెప్పడం, అదే సమయంలో రాజకీయ నాయకుల ప్రయివేట్ కార్యక్రమంలో పాల్గొనడం గమనార్హం, ఇదే ఉపాధ్యాయురాలు పై పలు సార్లు అభియోగాలు వచ్చిన అధికారులు రాజకీయ నాయకుల అండతో ' ఐ డోంట్ కేర్ ' అనే రీతిలో మినహాయిచడం మరో విశేషం, ఇక శిఖార్ ఖానా గడ్డలోని సెంటర్ ఉదయం 11 గంటలకే మూసివేశారు. అక్కడ పనిచేసే ఆయా మీటింగ్ వెళ్లడం టీచర్ లేకపోవడం కారణం ఇక రామచంద్ర పురం కాలనీ లోని సెంటర్ కూడా మధ్యాహ్నం మూసివేసి వుంది. అంబేత్కర్ కాలనీ లో మధ్యాహం మూసివేసి వుంది. గుండ్లకుంట లో పౌష్టికాహారం అందించడం లేదనే పిర్యాదు వుంది. కొన్ని చోట్ల కోడి గుడ్లు రావడం లేదని బాలామృతాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇక కొన్ని చోట్లా ఆయాలే కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు. కార్యకర్తలు మాత్రం సొంత పనుల మీద వెళ్లడం విశేషం పలు ప్రాంతాల్లోని కేంద్రాలు రెగ్యులర్‌గా తెరుచుకోవడం లేదని స్థానికులు చెపుతున్నారు .టీచర్లు కూడా మొక్కుబడిగానే హాజరవుతున్నారని . మెనూ పాటిస్తున్న దాఖలాలు ఎక్కడా కనిపించలేదు. పాలు, ఆకు కూరల జాడే లేదు. రికార్డుల్లో ఉన్న సంఖ్యకు.. సెంటర్లలో ఉన్న చిన్నారులకు పొంతన లేకుండా ఉంది. చాలా కేంద్రాల్లో ఐదుగురికి మించి లేకున్నా.. ఇరవై మందికిపైగా ఉన్నట్లు రికార్డుల్లో నమోదు చేశారు. బాలింతలు, గర్భిణులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో బాలామృతాన్ని పశువుల దాణాగా ఉపయోగిస్తున్నారు. అరకొరగా సరఫరా అవుతున్న సరుకులను సక్రమంగా పంపిణీ చేయకుండా కార్యకర్తలు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. కేంద్రాలు పై నిఘు పెంచుతాం ..తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. జిల్లా ఇంచార్జ్ సంక్షేమశాఖ అధికారి శిరీష ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో ఎవరైనా తప్పులు చేసిన సరైన సమయంలో సెంటర్లు తీయకున్న పౌష్టికాహారం పక్కదారి పట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంచార్జ్ సంక్షేమశాఖ అధికారి (ఐసిడిఎస్ ప్రాజెక్టు) తెలిపారు








# విద్యుత్ ఘాతంతోబిగేదె మృతి



**తొవ్వ,కేసముద్రం,జూలై 16:**
కేసముద్రం మండలం గాంధీ నగర్ గ్రామ శివారు ప్రాంతం లో బుధవారం నాడు సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకులకు ప్రమాదవశాత్తు తెగిపడిన ఎల్ టి విద్యుత్ లైను కు గాంధీనగర్ తండాకు చెందిన భూక్య దేవ తండ్రి,ఆలు గేదె మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై చనిపోయింది.అట్టి విషయం విద్యుత్ సిబ్బందికి తెలియపరచగానే విద్యుత్తు బంద్ చేయడం జరిగింది. గేదె విలువ సుమారు రూ .70 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

# నిధులు ఉన్న అభివృద్ధి సున్నా

- అధ్వానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం!
- కనిపించని పరిసరాల పరిశుభ్రత
- నీటి సరఫరా లేక మరుగుదొడ్లకు
- వెళ్లలేని రోగులు !!
- వచ్చామా? వెళ్ళామా అన్నట్లుగా ఉద్యోగులు వైద్యులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు




**తొవ్వ, నెల్లికుదురు, జూలై 16**
మండలంలోని 36 గ్రామపంచాయతీలు వాటి పరిధిలోని వంద తండాలకు ఏకైక దిక్కుగా ఉన్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈ ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి ఇటీవలే ప్రభుత్వం 3 లక్షల రూపాయలు కేటాయించినప్పటికీ అభివృద్ధి చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న తీరు తేటతెల్లమవుతుంది. వివరాల్లోకి వెళితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇక్కడ గతంలో విధులు నిర్వహించినవైద్యుల సేవల తోపాటు ఆసుపత్రి నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం తో ఎన్నో అవార్డులు రివార్డులు ప్రశంసలు పొందిన ఆసుపత్రి ప్రస్తుతం అవేవీ కనబడకపోవడం విచారకరం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ఉద్యోగులు వస్తున్నామ వెళ్తున్నామా అన్నట్లుగా వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా సేవలందిస్తూ వెళ్తున్న తీరు పరిసరాల పరిశుభ్రత చూస్తేనే తెలుస్తుంది. టిబి వంటి వ్యాధుల పరీక్షలు చేసిన తర్వాత కనీసం వ్యర్థపదార్థాలను పడవేయడం లో సైతంనిర్లక్ష్యం వహిస్తున్నారాని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గత కొన్ని నెలలుగా ఆసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు త్రాగునీరు సరిగా లేకపోవడమే కాకుండా మరుగుదొడ్లకు వెళ్లడం కూడా నీరు లేకపోవడంతో స్త్రీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధికి నిధులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం ఉందని, ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలియడం లేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆసుపత్రి అభివృద్ధితోపాటు సమయపాలన పాటించని వైద్యులు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ జిల్లా రథసారథి భరత్ చందర్ రెడ్డి జన్మదినం

- జిల్లా కాంగ్రెస్ శ్రేణుల శుభ దినం
- యువజన కాంగ్రెస్ జిల్లా నేత పెరుమాండ్ల రాజు గౌడ్
- జన్మదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 16**
కాంగ్రెస్ పార్టీ జిల్లా రథసారథి, 30 వసంతాలుగా కాంగ్రెస్ పార్టీకి, మహబూబాబాద్ నియోజకవర్గప్రజలకు తనదైన శైలిలో సేవలందిస్తున్న జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదినం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల శుభదినము అని యువజన కాంగ్రెస్ జిల్లా నేత పెరుమాండ్ల రాజు గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ అనేకమంది పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక నాయకుడు భరత్ చందర్ రెడ్డి అని కొనియాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని జన్మదినం సందర్భంగా కోరినట్లు తెలిపారు. అందుకు ఆయన అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి సముచిత స్థానం దక్కేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయనతోపాటు యువజన కాంగ్రెస్ నేతలు పెరుమాండ్ల రామ్మోహన్ గౌడ్, నల మాస మధు గౌడ్, చిర్ర శ్రావణ్ తదితరులున్నారు.

# మొక్కల పంపిణీలో పాల్గొన్న తహసిల్దార్ నంగునూరి రమేష్

## మొక్కలే జీవకోటికి ప్రాణదారం

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,16:**



ఖానాపురం గ్రామపంచాయతీ పరిధిలో మొక్కల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తాసిల్దార్ నంగునూరి రమేష్ హాజరు కావడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవకోటికి మొక్కలే ఆధారమని కొనియాడారు. మొక్కలు నాటడం వల్ల అవి పెరిగి వనం లాగా ఏర్పడి వర్షాధారానికి ఆధారపడుతుందని అన్నారు.ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శి సుప్రజ, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



# మహేష్ మేనల్లుడి కొత్త సినిమా..

## ఆకట్టుకుంటున్న 'వింటారా సరదాగా' టీజర్




టాలీవుడ్ టాప్ బ్యానర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్ ఒకవైపు అగ్ర హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తూనే.. మరోవైపు విభిన్న కథాంశాలతో కంటెంట్ ప్రధానమైన సినిమాలతో తీసుకోస్తుంది. అదే కోవలో ఈ సంస్థ నుంచి వస్తున్న మరో చిత్రం 'వీసా–వింటారా సరదాగా'. మహేశ్ బాబు మేనల్లుడు, యువ నటుడు అశోక్ గల్లా, శ్రీగౌరీప్రియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో ఉద్భవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. అమెరికా నేపథ్యంలో లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల జీవితాలను ఈ సినిమా ఆవిష్కరించబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది.

# ప్రేమను ఎందుకు వద్దనుకున్నాడు?



మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'స్కై'. పృథ్వీ పెరిచర్ల స్వీయ దర్శకత్వంలో నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజుతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో ఈ చిత్రం థియేటర్లలో విడు దల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా శనివారం ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. మనీ ట్రాన్సాక్షన్‌లో జరిగిన మిస్టేక్ వల్ల హీరోహీరోయిన్ల మధ్య బాండింగ్ ఏర్పడటం ఈ టీజర్‌లో ఆసక్తికరమైన అంశం. హీరో విక్కీ తను అనుకున్న రెస్టారెంట్ బిజినెస్‌లో సక్సెస్ అయ్యాడా? హీరోయిన్ ప్రేమను విక్కీ ఎందుకు వద్దను కున్నాడు? తన తండ్రికి సంబంధించి విక్కీకి ఉన్న గతమేంటి? ఈ ప్రశ్నలతో క్యూరియా సిటీని క్రియేట్ చేస్తూ టీజర్ సాగింది. ఆనంద్ భారతి, రాకేష్ మాస్టర్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రసూల్ ఎల్లోర్, సంగీతం: శివప్రసాద్, నిర్మాణం: వేలార్ ఎంటర్‌టైన్మెంట్స్.

# అతను నన్ను తిరిగి కొట్టాడు!

జీవితంలో తనకు ఎదురైన చేదు అనుభవాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు దంగల్ భామ ఫాతిమా సనాషేక్. ఆమె మాట్లాడుతూ 'గతంలో ఓ వ్యక్తి నన్ను ఇబ్బందికరంగా తాకాడు. అతను అసభ్యకరంగా ప్రవర్తించడంతో నాకు సహనం నశించి అతని చెంప ఛెళ్లుమనిపించాను. అతను వెంటనే నన్ను తిరిగి కొట్టాడు. నిజంగా నేను షాక్ అయ్యాను. తప్పు చేసింది అతను. నేను బాధితురాలిని. నన్నెలా కొడుతాడు? నిజంగా ఆ సంఘటన నన్నెంతో బాధించింది.ఇప్పటికీ ఆ క్షణం గుర్తొస్తే చెప్పలేనంత కోపం వస్తుంది నాకు. ఇలాగే లాక్‌డౌన్ టైమ్‌లో ఓసారి సైకిల్ రైడ్‌కి వెళ్లాలనిపించి, మాస్క్ ధరించి ముంబయ్ రోడ్లమీదకు వెళ్లాను. నేను వెళ్తూ ఉంటే ఓ టెంపో డ్రైవర్ నన్ను ఫాలో అయ్యాడు. హారన్ మోగిస్తూ, ఇష్టం వచ్చినట్టు పిలుస్తూ వెంటాడు. అతడి మాటలు నన్నెంతో బాధించాయి. ఈ సందర్భంగా సాటి స్త్రీలకు నేను చెప్పేదొక్కటే. మనకేదైనా సమస్య ఎదురైతే.. దాన్ని మనమే ఎదుర్కోవాలి. మానసికంగా ధృఢంగా ఉంటేనే అది మనకు సాధ్యమవుతుంది.' అంటూ చెప్పుకొచ్చారు ఫాతిమా సనాఫేక్.

# సున్నితమైన భావాలతో ఆలోచింపజేసేలా..

మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెల ప్రధాన పాత్రలు పోషిస్తున్న రూరల్



కామెడీ ఎంటైర్టైనర్ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. ప్రవీణ పరుచూరి స్వీయ దర్శకత్వంలో గోపాలకృష్ణ పరుచూరితో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రానా దగ్గుబాటి సమర్పకుడు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఇది ఓ గమ్మత్తైన సినిమా. రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వుకునేలా సినిమా ఉంటుంది. ద్వితీయార్థంలో నా శైలి సున్నితమైన భావాలు తెరపై కనిపిస్తాయి. ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసే సినిమా ఇది.' అని తెలిపారు. ఈ చిత్రంలో నటించే అవకాశమిచ్చిన యూనిట్ సభ్యులందరికీ హీరో మనోజ్‌చంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా నటులు రవీంద్ర విజయ్, బెనర్జీ, ఫణి కూడా మాట్లాడారు. ప్రవీణ పరుచూరి, బొంగు సత్తి, ప్రేంసాగర్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కథ, మాటలు: గురుకిరణ్ బత్తుల, కెమెరా: పెట్రోస్ ఆంటోనియాడిస్, సంగీతం: మణిశర్మ, నేపథ్య సంగీతం: వరుణ్ ఉన్ని, నిర్మాణం: పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్.

# తల్లయిన కియారా అద్వానీ

ప్రముఖ కథానాయిక కియారా అద్వానీ తల్లయ్యారు. బుధవారం ముంబయిలోని రిలయన్స్ ఆసుపత్రిలో ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు కొద్ది మాసాల క్రితం కియారా అద్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతు లు ప్రకటించారు. 'షేర్షా' (2021) సినిమాలో ఈ జంట తొలిసారి కలిసి నటించారు. అప్పుడే వీరి మధ్య ప్రేమ చిగురించింది. 2023 ఫిబ్రవరి 7న రాజస్థాన్‌లో వారిద్దరు వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'భరత్ అనే నేను' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన కియారా అద్వాణీ ఆ తర్వాత 'వినయ విధేయ రామా' 'గేమ్ ఛేంజర్' చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం ఆమె కథానాయికగా నటిస్తున్న 'వార్–2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ
epaper.thovvanews.in







మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలకేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లాఅధ్యక్షురాలు, మాజీయంపి మాలోత్ కవిత, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు.

# అస్తవ్యస్తంగా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల

## విద్యార్థులకు అందివ్వాల్సిన ప్రభుత్వ రాయితీ ఏ ఒక్కటి అందించటం లేదు

## విద్యార్థులను చూసుకోవాల్సిన వార్డెన్ పై అనేక ఆరోపణలు వస్తున్నాయి

## ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏసీబీ తనిఖీల్లో వెల్లడించిన ఏసీబీ అధికారి .

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:**



జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల అస్తవ్యస్తంగా వుందని , విద్యార్థినుల ఆహారం కోసం జిసిసి నుంచి తీసుకున్న సరుకులు లెక్క పత్రం లేవని, విద్యార్థులకు అందించాల్సిన కాస్మోటిక్ , పౌష్టిక ఆహారం లో అనేక లోపాలు ఉన్నాయని ఏసీబీ , ఫుడ్ కంట్రోలర్ అధికారులు తెలిపారు , బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల .. సుమారు నాలుగు గంటలుగా తనిఖీ చేసిన అధికారులు పలు రకాల విషయాలు వారి దర్యాప్తులో బయట పడ్డాయని వెల్లడిస్తూ ఏసీబీ ఉన్నత అధికారి మాట్లాడుతూ అస్తవ్యస్తంగా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల లో నిర్వహణ జరుగుతుందని వార్డెన్ సరైన పాలనా అందించడం లేదని తెలిపారు , జిసిసి నుంచి తీసుకున్న స్టాక్ మెటీరియల్ పక్కదారి పడుతున్నట్టు గుర్తించారు , కాస్మోటిక్ , పౌష్టిక ఆహారం విద్యార్థినుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వార్డెన్ వ్యవహరిస్తున్నారని ఆడపిల్లలు ఉంటున్న హాస్టల్ బాత్ రూమ్ లు సరిగ్గా లేవని , వాచ్ మాన్ లేరని విద్యార్థినులు బయటకు వెళ్ళినప్పుడు తప్పకుండ అవుట్ రిజిస్టర్ ఎవరితో వెళుతుంది తెలియాలని అలాటి ఆనవాలు ఏమి లేవని రిజిస్టర్ లేకపోవడం పై మరింత కూపీ లాగుతున్నారు , అదేవిధంగా హాస్టళ్ల ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారి కూడా అప్రమత్తత లేకపోవడం తో ఇలాంటివి జరుగుతున్నట్టు తెలిసింది అంతేకాకూండా మరింత లోతుగా వివరాలు సేకరిస్తున్నట్టు సంబంధిత అధికారి తెలియజేశారు .



# “తొలిఅక్షరం” పత్రిక ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలి.

## జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్ర ప్రసాద్



**తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:**

ప్రముఖ తెలుగు దినపత్రిక “తొలిఅక్షరం” పత్రికకు తెలుగు తోపాటు హింది, ఇంగ్లీష్ భాషలలో కూడా డిజిటలైజ్ అప్ గ్రేడ్ సాదించిన సందర్భంగా.పత్రిక ఎడిటర్ పస్థం సైదులు , బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్ కు, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు కలిసి , మిఠాయిలు తినిపించి సంబరాలు నిర్వహించారు పత్రిక అనుమతులకోసం సహకరించిన అధికారులకు యూనియన్ నాయకులూ కృతజ్ఞతలు తెలిపారు మున్ముందు పత్రిక అభ్యున్నతికి మరింత సహాయ సహకారాలు అందించాలని అభిలషించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు రేఖ వర్మ, మద్ది వీరన్న, పోటో జర్నలిస్ట్ మురళి తదితరులు పాల్గొన్నారు..

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:**

దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు

# గ్రంథాలయ పాఠకుల అభిమానం సంపాదించుకున్న”ఎం డీ గౌస్” సేవలు అభినందనీయం!!

## జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత

**తొవ్వ ,మహబూబాబాద్ ,జులై 16:**



మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో బుధవారం డోర్నకల్ శాఖ గ్రంథాలయం అటెండర్ ఎండి గౌస్ ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన సభ ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత మాట్లాడుతు డోర్నకల్ శాఖ గ్రంథాలయంలో అటెండర్ గా పని చేస్తూ గ్రంథాలయ పాఠకులకు విజ్ఞాన సేవ చేసి అభిమానం సంపాదించుకున్న గౌస్ సేవలు అభినందనీయమన్నారు, అంకిత భావం చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రజలు వారిని కలకాలం గుర్తుంచుకుంటారని తర్వాత వారికి ఆదర్శప్రాయలవుతారని అన్నారు, 38 సంవత్సరాలుగా అమూల్యమైన విజ్ఞాన సేవ చేసినటువంటి గౌస్ విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందకరంగా సాగాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు, జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్,, ఎండి వసీం, ఏం డి అక్రమ్, ఎండి రెహనా,, ఏం డి అక్షరోహి,, బి శంకర్, బొడ్డుపల్లి భూలక్ష్మి ,నల్ల ఉపేందర్, ఎల్ శ్రీకాంత్, రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, డి జానకి ,గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు

# ఈదులపూసపల్లి ప్రాథమిక పాఠశాల టై బెల్ట్ లు ప్రభుత్వ నోట్ బుక్ లు పంపిణీ.

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:**



తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా , స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యం లో బుధవారం మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి ప్రాథమిక పాఠశాల లో టై బెల్ట్ లు , ప్రభుత్వ నోట్ బుక్ లు 120మంది విద్యార్థులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబూబాబాద్ మండల విద్యాశాఖ అధికారి యస్ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి ధన్యవాదాలు తెలిపారు .ఉపాధ్యాయలను విద్యార్థుల లో అభ్యసన సామర్థ్యలు పెంచే విదముగా కృషి చేయాలన్నరు,స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ను చేర్పించాలన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు సహకారం అందించుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు ప్రభుత్వ పాఠశాల లను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండే విధంగా మరియు టై బెల్ట్ లు అందివ్వడం జరగింది అని అన్నారు ఈ కార్యక్రమంనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అనిత అధ్యక్షత వహించారు ఈ కార్య క్రమములో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పూజరి వీరయ్య ఉపాధ్యాయలు వేణు. సత్యనారాయణ రెడ్డి కృష్ణవేణి సుధాకర్ షమమ్ వసంత లు పాలుగోన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుంది,

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ,

## డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 16,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తుందని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ





ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు అందు తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరూ అర్హులేనని ఆయన అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇప్పటినుంచి గ్రామాల్లో కార్యకర్తలను కలుసుకుంటూ అభిమానులను, ప్రభుత్వం నుండి లబ్ది పొందిన లబ్ధిదారులను కలుస్తూ స్థానిక సంస్థల్లో ఓటు బ్యాంకుగా మార్చే విధంగా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తూ, నిలువ నీడ లేకుండా ఉన్నవారికి మొదటిగా ఇచ్చి రెండవ విడతలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను వడ్డీలు కట్టుకుంటూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురవి తాసిల్దార్ విజయ. సిరోలు తాసిల్దార్ పున్న%శీ% చందర్. ఎంపీడీవో కే వీరబాబు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం. ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి. నూకల వేణుగోపాల్ రెడ్డి. కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్. పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి. జిల్లా సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి. బాదావత్ రాము నాయక్. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్. మండల ప్రధాన కార్యదర్శి అవిరా మోహన్ రావు. ఉపాధ్యక్షులు బాలగని శ్రీనివాస్. టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్. ఉపాధ్యక్షులు బాదే వీరభద్రం. మండల యూత్ అధ్యక్షుడు డాక్టర్ డగల శరత్. మండల నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి దొ%శీ%గల జనార్దన్ రెడ్డి. జక్కుల నాగన్న. ఉపాధ్యక్షుడు కోర్ని అనిల్. దెయ్యాల శ్రీధర్. కోర్ని సురేష్. చిన్నం గణేష్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి...... .



**తొవ్వ మహబూబాబాద్, జూలై. 16:**

బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి ,గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు, జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ,ప్రజల భాగస్వామ్యం మహా దాతల ,దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ ,మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి., శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం స్మగ్లింగ్ కేసు.. కన్నడ నటికి ఏడాది జైలు శిక్ష

తొవ్వ డెస్క్



బంగారం స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యా రావుకు ఏడాది జైలు శిక్ష పడింది. ఈ ఉత్తర్వును విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ నిరోధక చట్టం (%జూఖీజ్రూాబూూా%) సలహా బోర్డు ఆమోదించింది. రన్యా

## వ్యవసాయ మార్కెట్లో వ్యాపారుల సిండికేట్ పై విచారణ చేయాలి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి....

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:**

మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో వ్యాపారులు సిండికేట్ గా మారి రైతులను చేస్తున్న మోసంపై సమగ్ర విచారణ చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఒక ప్రకటనలో కోరారు. సోమవారం (నిన్న) రోజున సిండికేట్ అయిన కొనుగోలుదారులు ఎవరూ రాకుండా ఒకే వ్యాపారి ఉన్న ధరలు తగ్గించి కొనుగోలు చేస్తే వ్యవసాయ అధికారులు నిమ్మక నేరెత్తినట్టుగా ఉన్నారని రవి ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నామ్ నిబంధనల ప్రకారం ఒకే టెండర్దారుడు ముందుకొచ్చినప్పుడు ఆ టెండర్ను తిరస్కరించాలని ఉన్న నియమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు అనుమతిని ఇచ్చారని రవి అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్ కమిటీ వ్యాపారుల కోసం ఉన్న నిబంధనలను ఎందుకు విస్మరించారని ఆ ప్రకటనలో ప్రశ్నించారు. పైగా మార్కెట్ శాఖ కొనుగోలుదారులకు మార్కెట్ ఉందనే సమాచారం లేక ఎవరు రాలేదు అని జవాబు ఇవ్వటంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఆరుగాలం కష్టపడ్డ రైతు తన పంటను అమ్ముకోవటానికి మార్కెట్ కి వస్తే ఇలా ధర తగ్గించి రైతాంగాన్ని తక్కువ ధరకు పంటను అమ్ముకునేటట్టుగా పరిస్థితులను సృష్టించటం సరికాదు. దీనిపై జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరపాలని లేదంటే ఆందోళన చేయక తప్పదని రవి ఆ ప్రకటనలో తెలిపారు.




## మహబూబాబాద్ పిన్ కోడ్ మార్పు

తొవ్వ , మహబూబాబాద్, జూలై. 16

మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు (%చీవష్ణ ాూఝఎఅ%) ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇప్పటి వరకు వారు ఉపయోగిస్తున్న 50610 1 పిన్ కోడ్ బదులుగా, ఇప్పటి నుండి 506102 పిన్ కోడ్ ఉపయోగించాల్సిందిగా మహబూబాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫిస్ %వీణ%. నయీముద్దిన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వచ్చిన సాంకేతిక మార్పుల వల్ల ఉత్తరాల డెలివరీ జాప్యం తగ్గించుటకు పిన్ కోడ్ మార్పు అవసరం ఉందని, ముఖ్యంగా మహబూబాబాద్ కొత్త బజారు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి 506102 పిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## , ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం యావత్ తెలంగాణ ప్రజలకు తీరని లోటు

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 16:**



ప్రముఖ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం యావత్ తెలంగాణ ప్రజలకు తీరని లోటని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు . బుధవారం ఆయన మరణం పట్ల సంతాపం తెలుపుతూ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాలు పంచుకొని ఆయన ఆదర్శంగా నిలిచారు.సమాజంలో అట్టడుగు వర్గాల హక్కులు, వికాసం కోసం ఆయన సాగించిన కృషిని కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి ప్రభంజన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్న.. శోక తప్తులైన ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## అంధకారంలో అంగన్వాడి కేంద్రం

## భవనం చుట్టూ ఆక్రమణ...

### ఉపాధ్యాయుల ఇంట్లో అంగన్వాడి కేంద్రం...




తొవ్వ ,ప్రతినిధి ,జులై 17:

: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు ప్రత్యేక భవన వసతి కల్పించి నిర్వహణ కొనసాగిస్తుంది.కొందరు చిరువ్యాపారులు ఆ భవనం చూట్టు వ్యాపార సముదాయలు ఏర్పడడంతో అంధకారంగా మారిన అంగన్వాడి కేంద్రం దీంతో ఆ అంగన్వాడి కేంద్రం నిర్వాహకురాలి ఇంటికి మారిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని అంగడి సెంటర్ సమీపంలో అంగన్వాడికి ప్రత్యేక భవనం కలిగి ఉండేది. పది సంవత్సరాల క్రితం చుట్టూ చిరు వ్యాపారుల దుకాణ సముదాయాలు ఏర్పడడంతో అందులో అంగన్వాడీ కేంద్ర నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణంలోని ఓ గదిలోకి మార్చారు. దీంతో అంగన్వాడి భవనం శిథిలమై అక్కరకురాకుండా పోయింది. ఈ విద్యా సంవత్సరానికి పాఠశాలలో తరగతుల అప్‌గ్రేట్ కావడంతో పాఠశాల ఆవరణలో నిర్వహించబడుతున్న అంగన్వాడి కేంద్రాన్ని ఖాళీ చేయాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.ప్రస్తుతం ఆ కేంద్రంలో పదిమంది ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ఉండగా 9 మంది గర్భిణీ స్త్రీలకు సేవలు అందిస్తున్నారు.రెండు సంవత్సరాల లోపు విద్యార్థులకు నేరుగా ఇంటికి పోషకాహారాలు అందిస్తున్నారు.అంగన్వాడీ కేంద్రం నిర్వహించడానికి భవనం లేక గత నెల రోజులుగా ఉపాధ్యాయురాలు కంగాల స్వరూప సెంటర్ నిర్వాణ కోసం గ్రామంలో ఎక్కడ ప్రభుత్వ భవనం దొరకకపోవడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సెంటర్లో ఉన్న వస్తువులన్నీ తన ఇంటి వద్ద చేర్చింది.తన ఇంటి వద్ద ఒక గదిని ఏర్పాటు చేసి అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.పాత భవనం నిర్వాహక ఎందుకు అక్కరాకుండా శిథిలమైందని అన్నారు.గత కొంతకాలంగా సొంత భవనం లేకపోవడంతో చాలా రకాల ఇబ్బందులు పడ్డామని ఈ విషయాన్ని ఎంఈఓ ఇతర అధికారి దృష్టికి తీసుకొళ్ళడం జరిగిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఈ మధ్య రెండు అంగన్వాడి నూతన భవనాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని ఒకటి ముస్మి గ్రామంలో కాగా మరోక్కటి మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చినప్పటికీ ఇంతవరకు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది అన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపి త్వరగా నూతన భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు.